నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

ఆదివారం 15 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 15, 2023 | SIDDIPET



హుస్నాబాద్‌లో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

# అచ్చొచ్చిన గడ్డ

## హుస్నాబాద్ నుంచే తొలి అడుగు

- 2014, 2018 ఎన్నికల శంఖారావానికి హుస్నాబాద్‌లోనే శ్రీకారం చుట్టిన కేసీఆర్
- సీఎం కేసీఆర్‌కు కలిసి వస్తున్న హుస్నాబాద్
- రాష్ట్రస్థాయిలో హుస్నాబాద్ పేరు
- సీఎం కేసీఆర్ కృషితోనే గౌరవెల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తి
- నియోజకవర్గానికి నిధుల వరద పారించిన ముఖ్యమంత్రి
- ప్రతిష్టాత్మకంగా హుస్నాబాద్ 'ప్రజా ఆశీర్వాద సభ'
- భారీగా తరలిరానున్న గులాబీదండు

సీఎం కేసీఆర్‌కు హుస్నాబాద్ నియోజకవర్గంతో విడదీయరాని అనుబంధం ఉంది. 2014, 2018 ఎన్నికల శంఖారావాన్ని ఇక్కడి నుంచే మొదలుపెట్టారు. రెండుసార్లు కలిసొచ్చిన హుస్నాబాద్ గడ్డ నుంచే మూడోసారి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టేందుకు ప్రజాఆశీర్వాద సభను నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కోట్లాది రూపాయలు కేటాయించారు. దీంతో స్వరాష్ట్రంలో రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. హరితహారంలో ముందుండాలనే లక్ష్యంతో హుస్నాబాద్‌లో స్వయంగా మొక్కలు నాటి ఇక్కడి ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ స్ఫూర్తినిచ్చారు. మిషన్‌కాకతీయతో చెరువులకు పూర్వవైభవం వచ్చింది. సమైక్య రాష్ట్రంలో గుంతలు పడ్డ రహదారులకు మహర్దశ వచ్చింది. గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్టును పూర్తిచేయడంతో రైతులకు ఆ ఫలాలు అందుతున్నాయి.

– హుస్నాబాద్, అక్టోబర్ 14

మధ్య పేజీల్లో..



హుస్నాబాద్‌లో సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ తదితరులు

# హుస్నాబాద్‌కు ప్రగతి ప్రదాత

## నేడు హుస్నాబాద్‌లో ప్రజా ఆశీర్వాద సభ



బీఆర్‌ఎస్ ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు సిద్ధమైంది. సీఎం కేసీఆర్‌కు సెంటిమెంట్‌గా భావించే హుస్నాబాద్‌లో ఎన్నికల తొలి ప్రజా ఆశీర్వాద సభ ఆదివారం నిర్వహిస్తున్నారు. 2014, 2018 ఎన్నికల్లో ప్రజాఆశీర్వాద సభ ఇక్కడే నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ రెండుసార్లు భారీ విజయాన్ని సాధించారు. శనివారం హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి లక్షకు పైగా జనాన్ని సభకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. అధినేత సభను విజయవంతం చేసేందుకు బీఆర్‌ఎస్ శ్రేణులు ఇప్పటికే సన్నాహక సమావేశాలు నిర్వహించి భారీగా జన సమీకరణ చేసేందుకు దిశానిర్దేశం చేశాయి. మరోవైపు గులాబీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తుండగా, ప్రతిపక్ష పార్టీలు కలవరపడుతున్నాయి.

– హుస్నాబాద్, అక్టోబర్ 14

- ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్న సీఎం.. హుస్నాబాద్ నుంచే తొలి బహిరంగ సభ
- సాయంత్రం 4 గంటలకు సభ
- ఏర్పాట్లను పర్యవేక్షించిన బోయినపల్లి వినోద్‌కుమార్, కెప్టెన్ లక్ష్మీకాంతరావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్
- వెయ్యి మంది పోలీసులతో భారీ బందోబస్తు
- హుస్నాబాద్ పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు: సిద్దిపేట సీపీ శ్వేత

హుస్నాబాద్‌లో సీఎం సభ కోసం ఏర్పాటు చేసిన వేదిక



# కాంగ్రెస్, బీజేపీకి షాక్

# చేరికల జోష్



బీఆర్‌ఎస్‌లో చేరిన దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి, తిమ్మాపూర్ గ్రామాల యువజన సంఘాల నాయకులతో మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

బీఆర్‌ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. శనివారం వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో గులాబీ పార్టీలో చేరారు. రాయపోల్ మండలంలోని వడ్డేపల్లికి చెందిన బీజేపీ కార్యకర్తలు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, దుబ్బాక మండలంలోని పెద్దగుండవెల్లి, తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన పలు యువజన సంఘాల నాయకులు గులాబీ పార్టీకి జైకొట్టారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో పెద్దసంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

– దుబ్బాక/రాయపోల్/మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 14

- అక్బర్‌పేట-భూంపల్లి, దుబ్బాక, రాయపోల్ మండలాల్లో ప్రతిపక్షాలు ఖాళీ
- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక
- అభివృద్ధిని చూసి గులాబీ పార్టీలో చేరినట్లు ప్రకటన

8



# పూల పండుగ షురూ..

- జిల్లా వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు
- పెద్దఎత్తున ఆడిపాడిన మహిళలు, యువతులు
- చెరువులు, కుంటల్లో బతుకమ్మల నిమజ్జనం

లోపలి పేజీల్లో..



సిద్దిపేట పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు